www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం, 14.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 213

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# బీజేపీ 190 సీట్లకే పరిమితం

- ఇండియా కూటమికి 315 సీట్లు పక్కా
- విపక్ష కూటమిని అధికారంలోకి తీసుకొస్తా
- ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్‌కు భంగపాటు
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలోని కాషాయ కూటమిని మట్టికరిపించి విపక్ష ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకొస్తామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి బీజేపీని నిలువరించేలా తాము బెంగాల్ నుంచే కూటమికి సాయం చేస్తామని చెప్పారు. తనకు అందిన సమాచారం ప్రకారం ఎన్డీయే కేవలం 190 నుంచి 195 స్థానాలకే పరిమిత మవుతుందన్నారు. విపక్ష ఇండియా కూటమి 315 స్థానాల్లో గెలుపొందుతుందని అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బన్గావ్లో దీదీ లోక్సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్కు భంగపాటు తప్పదని ఆమె పేర్కొన్నారు. విపక్ష ఇండియా కూటమి కేంద్రంలో అధికార పగ్గాలు చేపడుతుందని దీదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

### మహిళల ఆత్మగౌరవంతో ఆడుకోవద్దు

బొంగావ్లో జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి మాట్లాడిన మమతా బెనర్జీ.. ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేశారు. అఘాయిత్యాలపై తప్పుడు ప్రకటనలు చేస్తూ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవంతో ఆడుకోవద్దని మండిపడ్డారు. ఈ క్రమంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు, ప్రధాని మోడీపై సీఎం మమత విరుచుకుపడ్డారు. ఇక్కడ మహిళల ఆత్మగౌరవంతో ఆడవద్దని, మా అమ్మానాన్నల గౌరవంతో ఆడుకుని కుట్ర పన్నవద్దని ఆరోపించారు.

# ఆంధ్రాలో భారీ పోలింగ్

- సాయంత్రం ఐదు గంటల వరకే 68 శాతం
- పది దాటినా పోలింగ్ కేంద్రాల్లోనే ఓటర్లు
- 6 దాటాక వచ్చిన వారికి అనుమతి
- పలుచోట్ల హింసాత్మక ఘటనలు
- బాంబు దాడులు ■ ఏజెంట్ల కిడ్నాప్ లు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రం ఓటెత్తింది ఎండా వానను సైతం జనం లెక్కచేయ లేదు.. పలుచోట్ల అధికార పార్టీ హింసాత్మక దాడులకు సైతం వెరవకుండా ఓటర్లు చైతన్యంతో తమ తీర్పును నిక్షిప్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెదురుమదురు హింసాత్మక ఘటనల మధ్య సాయంత్రం 6గంటలకే పోలింగ్ సమయం ముగిసినా అప్పటికే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు క్యూ లైన్లలో వేచి ఉన్నారు. దీంతో వీరందరికీ ఓటు వేసేందుకు ఈసీ అవకాశం కల్పించింది. సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 68 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇంకా దాదాపు 3,500కు పైగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కొనసాగుతోంది. రాత్రి 10గంటల వరకు ఈ పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు మిగతా 2లో

### తంగెడలో నాటుబాంబులతో దాడులు

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం తంగెడలో టీడీపీ, వైసీపీ శ్రేణులు నాటు బాంబులతో దాడులు చేసుకున్నాయి. పోలింగ్ ముగిసే సమయంలో ఒక్క ఓటు విషయంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. 6గంటల తర్వాత కూడా పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. ఓటింగ్ శాతం తగ్గించేందుకే వైకాపా ఇలాంటి దాడులకు పాల్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘర్షణలో సుమారు పది ద్విచక్రవాహనాలు, నాలుగు దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. బాంబు దాడులు జరుగుతున్నా పోలీసుల నుంచి కనీస స్పందన లేదని తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో పోలీసు బలగాలు కూడా సకాలంలో అక్కడికి చేరుకోలేక పోయాయని అధికారులు చెబుతున్నారు.



# కాశీ ప్రజలకు రుణపడి ఉంటా

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- వారణాసిలో మెగా రోడ్ షో
- మే 14న వారణాసిలో నామినేషన్
- 6 కిలోమీటర్ల మేర సాగిన ప్రధాని రోడ్ షో
- పట్నాలో గురుద్వారా సందర్శించిన మోదీ
- భక్తులందరికి స్వయంగా వడ్డించిన ప్రధాని

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
కాశీ ప్రజల అద్భుతమైన ఆప్యాయతకు రుణపడి ఉంటానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జూన్ 1న ఏడో, చివరి దశలో వారణాసిలో ఓటింగ్ జరగనుంది. సోమవారం లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన నియోజకవర్గమైన వారణాసిలో మెగా రోడ్ షో నిర్వహించారు. మంగళవారం (మే 14) వారణాసిలో ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. వారణాసి నుంచి ప్రధాని మోదీ వరుసగా మూడోసారి లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అంతకుముందు హిందూ మహాసభ వ్యవస్థాపకుడు మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన వెంట మిగతా 2లో



# బీజేపీకే అనుకూలం

- మంచి ఫలితాలు వస్తాయి
- పట్టణాల్లో ఓటింగ్ శాతం తగ్గినా ఇబ్బంది లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

వివరాలు 2లో

# పాతబస్తీలో హై టెన్షన్

- పోలింగ్ బూత్‌లు చుట్టేసిన మాధవీ లత
- అక్కడక్కడా అడ్డుకున్న ఎంఐఎం కార్యకర్తలు ■ నగరంలో తీవ్ర ఉద్రిక్తత
- బూత్ నంబర్ 40లో రిగ్గింగ్ జరిగిందంటూ మాధవీలత ఆరోపణ
- ఓటర్ల బుర్కాలు తొలగించాలని డిమాండ్.. అభ్యంతరాలు
- బీజేపీ అభ్యర్థిపై కేసు నమోదు





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తరువాత ఎంఐఎం నేతలు రిగ్గింగ్ చేశారని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత సంచలన ఆరోపణలు చేశారు. చంద్రాయణ్ గుట్టలోని రియాసత్ నగర్ బూత్ నంబర్ 40లో రిగ్గింగ్ జరిగిందని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో ఒక్క అధికారి, పోలీసు కూడా అక్కడ లేరని పేర్కొన్నారు. హిజాబ్ ధరించి ఉన్న దాదాపు 150కి పైగా యువతులు, మహిళల్ని వేరే చోటు నుంచి తీసుకొచ్చి వారితో దొంగ ఓట్లు వేయిస్తున్నారని సమాచారం అందగానే అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ పదే పదే హిట్లర్ పేరు ప్రస్తావిస్తారు.. హిట్లర్ రాజ్యమంటే ఇలాగే ఉంటుందంటూ మండిపడ్డారు. బతికున్న ఎంతో మందిని చనిపోయారని చెబుతూ ఓటు వేయకుండా అడ్డుకున్నారని, రాక్షస రాజ్యానికి అంతం లేదా? అని ప్రశ్నించారు. తాను పోలింగ్ బూత్ కు వెళ్లగా రిగ్గింగ్ జరిగినట్లు గుర్తించానని, అక్కడ పోలీసులు, అధికారులు లేరని మాధవీ లత తెలిపారు. కిటికీల నుంచి వీడియోలు తీయగా.. రిగ్గింగ్ జరిగినట్లు, లోపలు మనుషులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తాను ఎక్కడికి వెళ్తే అక్కడికి ఎంఐఎం మనుషులు, పోలీసులు వస్తున్నారని.. సెక్యూరిటీగా బీజేపీ మిగతా 2లో

### కేసు నమోదు

హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతపై కేసు నమోదయింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదయింది. మాధవీలత పోలింగ్ బూత్‌లోకి వచ్చి బుర్ఖా వేసుకున్న మహిళల ఐడీ ప్రూఫ్ చెక్ చేశారు. హిజాబ్ తొలగించాలని చెప్పి వారి ఐడీలను ఆమె చెక్ చేశారు. దీంతో ఆమె అనుచితంగా ప్రవర్తించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. మాధవీలత పోలింగ్ బూత్‌లోకి వెళ్లి అక్కడ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్న మహిళల ఐడీ కార్డులను అడిగి తీసుకున్నారు. కొంతమందిని హిజాబ్ తొలగించమని కోరారు. హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని హిందువుల ఓట్లు తొలగించారని కూడా ఆమె ఆరోపించారు. ఐడీ కార్డులు సరిగ్గా చూసిన తర్వాతే ఓటింగ్‌కు అనుమతించాలని కోరారు.

# బీఆర్ఎస్‌కు అద్భుత ఫలితాలు

- పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో

# ఇండియా కూటమి గెలుపు ఖాయం

జూన్ 5నే జైలు నుంచి బయటకొస్తా ■ ఆప్ పార్టీ కౌన్సిలర్లతో సమావేశం
ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు ■ దేవుడి దయతోనే 20 రోజుల బెయిల్
■ పీఎంఓకు తిహాడ్ జైలు సీసీటీవీ ఫీడ్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
లోక్ సభ ఎన్నికలు ముగిశాక కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. తాను జైలు నుంచి వెంటనే విడుదలవుతానని చెప్పారు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. మే 13వ తేదీ సోమవారం ఢిల్లీలో ఆప్ పార్టీ కౌన్సిలర్లతో కేజ్రీవాల్ సమావేశమయ్యారు. ఇటీవల తనకు మధ్యంతర బెయిల్ మంజూరు మిగతా 2లో

# వెంటనే రుణ మాఫీ చేయడమే తొలి కర్తవ్యం

- రాయ్ బరేలీ వేదికగా రాహుల్ గాంధీ ప్రకటన
- ప్రియాంక గాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం
- రాయ్‌బరేలీలో భారీ ప్రచార ర్యాలీ
- రైతులకు చట్టపరమైన మద్దతు ధర
- రైతులకు 30 రోజుల్లోగా బీమా సొమ్ము
- రాజ్యాంగం లేకపోతే అదానీ, అంబానీల ప్రభుత్వం
- ప్రతి నెలా మహిళల ఖాతాలోకి డబ్బులు
- కాంగ్రెస్ రాగానే కాంట్రాక్టు వ్యవస్థను నిలిపివేస్తం
- త్వరలో పెళ్లి చేసుకోబోతున్నానని ఆసక్తికర వ్యాఖ్యలు



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రుణ మాఫీ చేయడమే తొలి కర్తవ్యమని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. రైతులకు చట్టపరమైన మద్దతు ధర తీసుకురావడం రెండో పనిగా వెల్లడించారు. మూడో టాస్కు వివరిస్తూ.. రైతులకు బీమా సొమ్మును 30 రోజుల్లోగా చెల్లించడం మూడో పని అని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారం కోసం రాయ్బరేలీలో పర్యటించారు.

### 100 ఏళ్ల అనుబంధం

రాయ్బరేలీతో తమకు 100 ఏళ్ల అనుబంధం ఉందని, ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉందని రాహుల్ మిగతా 2లో

# ఆంధ్రాలో భారీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు. విశాఖ జిల్లాలో దాదాపు 135 కేంద్రాల్లో మరో రెండు గంటల పాటు పోలింగ్ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. సోమవారం ఉదయం 7గంటలకు మొదలైన పోలింగ్ అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4గంటలకే ముగియగా.. కురుపాం, పాలకొండ, సాలూరులో సాయంత్రం 5గంటలకే పరిసమాప్తమైంది. మిగతా చోట్ల సాయంత్రం 6గంటలకే పోలింగ్ సమయం ముగిసినా దాదాపు అన్నిచోట్ల ఓటుహక్కు వినియోగించుకొనేందుకు జనం పెద్ద ఎత్తున క్యూలైన్లలో వేచి ఉండటంతో అందరికీ స్లిప్పులు ఇచ్చిన ఎన్నికల సంఘం అధికారులు.. వారందరికీ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అవకాశం కల్పించడంతో పోలింగ్ శాతం భారీగా నమోదయ్యే అవకాశం ఉంది.

## తెలంగాణలో ప్రశాంతం

తెలంగాణలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరిగింది. సమస్యాత్మక ప్రాంతాలు 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలో పోలింగ్ ముగిసిన తరువాత తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, శాంతి భద్రత సమస్యలు తలెత్తలేదని చెప్పారు. ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఘటనలు, ఫిర్యాదులతో సోమవారం 38 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఓటింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను రాత్రి ఒకటి, రెండు గంటల వరకు తరలించి భద్రపరచనున్నట్లు తెలిపారు. ఒకవేళ పోలింగ్ కేంద్రం వద్దే కౌంటింగ్ సెంటర్ ఉన్నట్లయితే అక్కడే స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎంలు తరలిస్తామన్నారు. వికాస్ రాజ్ ఇంకా మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. గత ఐదారు నెలలుగా సిబ్బంది ఎన్నికల ప్రక్రియను నిర్వహించి తమ బాధ్యతల్ని విజయవంతంగా పూర్తి చేశారు. భారీ బందోబస్తుతో ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి భద్రపరచనున్నారు. పోలింగ్ శాతం ఎంత నమోదు అవుతుందో ఇప్పుడే చెప్పలేం. ఈరోజు అర్ధరాత్రి లేక మంగళవారం ఉదయం పోలింగ్ శాతంపై క్లారిటీ వస్తుంది. గతంలోలాగే హైదరాబాద్ లో ఈ ఎన్నికల్లోనూ అతి తక్కువ శాతం పోలింగ్ నమోదైనట్లు' పేర్కొన్నారు.

## మధ్యాహ్నం నుంచి ఓటింగ్ కేంద్రాలకు పోటెత్తారు..

మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు అధికంగా వచ్చారు. ఈవీఎంలలో సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాం. మంగళవారం ఉదయం 11 గంటలకు స్క్రూటినీ చేసిన తరువాత రీ పోలింగ్ అవసరమా లేదా తేలుతుంది. అత్యధికంగా మెదక్ లో 71.33 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ లో 39.17 శాతం పోలింగ్ జరిగిందన్నారు. పోలింగ్ శాతంపై మంగళవారం స్పష్టత వస్తుందన్నారు. మార్చి నుంచి ఇప్పటివరకూ రూ.330 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈసీఐ పోర్టల్ ద్వారా 415 ఫిర్యాదులు రాగా, 1950 టోల్ ఫ్రీ ద్వారా 21 ఫిర్యాదులు, సీవిజిల్ ద్వారా 225 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

# పాతబస్తీలో హై టెన్షన్

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలు ఉంటే, వారిపై సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం వారికి మద్దతుగా నిలిచారని, గంటసేపు తాను అక్కడే ఉండగా.. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వచ్చి ఎంత సేపు డోర్ కొట్టినా, పిలిచినా లోపల నుంచి ఎవరూ స్పందించకపోవడం దారుణమన్నారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ మీద ఇళ్లు ఉంటుందా, ఇక్కడ అందుకు భిన్నంగా ఉందని చెప్పారు. మొఘల్ పురాలో అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో 500 మంది కలిసి ర్యాలీ చేశారు. తన మీద ఇష్టం ఉన్నట్లు అరుస్తూ బండ బూతులు తిడుతూ దుర్మార్గంగా ప్రవర్తించినట్లు తెలిపారు. వెంటనే సీఆర్పీఎఫ్ సిబ్బంది స్పందించి తనను సేఫ్ గా కారులో తరలించారని చెప్పుకొచ్చారు. గోల్డెన్ జూబ్లీ స్కూల్లో ఓ మైనర్ ను పట్టుకోగా, మైనర్ అని రాస్తామన్నారు. ఈరోజు హాలిడే అని రేపు కేసు నమోదు చేస్తామని చెబుతున్నారని వాపోయారు. కొందరు పోలింగ్ బూత్ లో ఓటు వేసి బయటకు వచ్చాక, షర్ట్ మార్చుకుని వెళ్లి మరో ఓటు వేసి రావడం చూశామన్నారు.



# కాశీ ప్రజలకు రుణపడి ఉంటా

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ ముఖ్యనేతలు ఉన్నారు. మాళవియా స్క్వేర్ నుంచి శ్రీ కాశీ విశ్వనాథ్ ధామ్ వరకు రోడ్ షో జరిగింది. దారి పొడవునా శ్రీరాముడి నినాదాలు మిన్నంటాయి.

## ప్రజలకు అభివాదం

ఈసారి ఉత్తరప్రదేశ్లో లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘజియాబాద్ నుంచి రోడ్ షో ప్రారంభించిన మోదీ.. ఆ తర్వాత కాన్పూర్, బరేలీ, అయోధ్యలో కూడా రోడ్ షోలు చేశారు. ఈ ప్రదేశాలన్నింటిలో, మోదీ వాహనం ఎక్కిన వెంటనే, భారతీయ జనతా పార్టీ ఎన్నికల గుర్తు, కమలంతో ప్రజలకు అభివాదం చేసేవారు. కానీ తన పార్లమెంటు నియోజకవర్గంలో మాత్రం చేతిలో కమలం పట్టుకోకుండా, ముకుళిత హస్తాలతో ప్రజలకు అభివాదం చేయడం కనిపించింది. ఈ ఆరు కిలోమీటర్ల రోడ్ షోలో షెహనాయ్ ధ్వనులు, శంఖుస్థాపనలు, డప్పుల దరువులు, మంత్రోచ్ఛారణల నడుమ యాత్ర అంతా కాశీ సంస్కృతిలో మునిగితేలింది.

## గురుద్వారాలో ప్రధాని మోదీ

పట్నాలోని తఖత్ శ్రీ హరిమందిర్ జీ పట్నా సాహిబ్ ను దర్శించుకున్నారు. ఈ ఆలయంను సిక్కులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. గురుద్వారాలో ప్రధాని మోదీ.. నారింజరంగు తలపాగ వేసుకున్నారు. బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ తో కలిసి మోదీ హరిమందిర్ ఆలయంను సందర్శించారు. అక్కడ భక్తుల కోసం తయారు చేస్తున్న పదార్థాలను చూశారు. అక్కడి ప్రసాదాల తయారీ ప్రదేశం దగ్గరకు వెళ్లి గరిట పట్టుకున్నారు. సిక్కులకు ప్రసాదంగా చెప్పే లంగర్ అనే విధానంలో అందరికి వడ్డించే కార్యక్రమం చేశారు. భక్తులందరికి స్వయంలో తన చేత్తో వడ్డించారు. అక్కడి పిల్లలతో ఉల్లాసంగా గడిపారు. తఖత్ శ్రీ పాట్నా సాహిబ్, తఖత్ శ్రీ హరిమందిర్ జీ, పాట్నా సాహిబ్ అని కూడా పిలుస్తారు, ఇది రాష్ట్ర రాజధానిలో ఉన్న సిక్కుల ఐదు తఖత్లలో ఒకటి. గురుగోవింద్ సింగ్ జన్మస్థలం గుర్తుగా 18వ శతాబ్దంలో మహారాజా రంజిత్ సింగ్ చేత తఖత్ నిర్మాణం చేపట్టబడింది. గురు గోవింద్ సింగ్, పదవ సిక్కు గురువు. 1666లో పాట్నాలో జన్మించారు. ఆనంద్పూర్ సాహిబ్కు వెళ్లడానికి ముందు అతను తన ప్రారంభ సంవత్సరాలను కూడా ఇక్కడే గడిపాడని చెబుతుంటారు.

# బీజేపీకే అనుకూలం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



పోలింగ్తో తెలంగాణలో బీజేపీ కొత్తశక్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి అన్నారు. కేంద్ర నాయకత్వం అనేక రకాలుగా తమకు సహకరించిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి నడ్డా నాయకత్వంలో బీజేపీకి సంపూర్ణ సహకారం లభించిందని చెప్పారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను ఏటా అధికారికంగా నిర్వహించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. సమ్మక్క, సారక్క యూనివర్సిటీ, పసుపుబోర్డు, టెక్స్టైల్ పార్క్ వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను మోదీ తెలంగాణకు ఇచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే వీటిని మోదీ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్రెడ్డి, రాహుల్గాంధీ కుటిల ప్రయత్నాలను ప్రజలు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తగ్గినా బీజేపీకే అనుకూలంగా ఉందని భావిస్తున్నట్టు తెలిపారు. ముందుగానే చెప్పినట్టుగా.. ఈ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోడీ వస్తే ఇక ఎన్నికలు ఉండవు

- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- బీజేపితో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ముప్పు
- మోడీ హేమంత్ సోరెన్ను అరెస్టు చేయించేందుకు అత్యుత్సాహం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ లోక్సభ ఎన్నికల్లో కూడా గెలిచి అధికార పీఠంపైకి వస్తే దేశంలో మళ్లీ ఎన్నికలు జరగవని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీలాంటి పార్టీ వల్ల దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. సోమవారం ఝార్ఖండ్లోని హజారీబాగ్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. విపక్ష నేత హేమంత్ సోరెన్ను అరెస్టు చేయించేందుకు అత్యుత్సాహన్ని చూపించిన ప్రధాని మోదీ అదానీ, అంబానీల వంతు వచ్చే సరికి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. అదానీ, అంబానీల నుంచి రాహుల్ గాంధీ టెంపోల నిండా డబ్బుకట్టలు తెచ్చుకున్నారని ప్రధాని మోదీ గతంలో తప్పుడు ఆరోపణలు చేశారని ఖర్గే మండిపడ్డారు. ఇవే ఆరోపణల వ్యవహారంలో అదానీ, అంబానీలను అరెస్టు చేయించే ధైర్యం మోదీకి లేదన్నారు. ఎన్నికల బాండ్లను కొని బీజేపీకి చందాలు ఇచ్చిన వాళ్లకే దందాలు (కాంట్రాక్టులు) ఇచ్చిన కల్చర్ పీఎం మోదీది అని ఆయన ధ్వజమెత్తారు. ప్రతిపక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే కేంద్రంలోని బీజేపీ సర్కారు అరెస్టు చేయించిన విపక్ష నేతలందరికీ విముక్తి లభిస్తుందని వెల్లడించారు. బీజేపీ, ప్రధాని మోదీ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఖర్గే వ్యాఖ్యానించారు.

## మోదీజీకి అదానీ, అంబానీ కావాలి - మాకు ప్రజలు కావాలి

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

అదానీ , అంబానీల ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ పనిచేస్తుంటారని, కానీ రాయ్బరేలీ నియోజకవర్గ ప్రజల కోసం తమ కుటుంబం పని చేస్తుంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తన కుటుంబానికి రాయ్బరేలీ ప్రజలతో బలమైన సంబంధాలు ఉన్నందువల్లే, ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఉత్తర్రప్రదేశ్లోని రాయ్బరేలీ లోక్సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత తొలిసారిగా ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ప్రధాని మోదీ దాదాపు 25 మంది బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయించారని ఆరోపించారు. ఈ డబ్బుతో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు నిధులను కేటాయించవచ్చన్నారు. రాయ్బరేలీలో ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు తన అమ్మమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, తల్లి సోనియా గాంధీ ఎంతో కృషి చేశారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీకి పేదల సమస్యల కంటే, పారిశ్రామికవేత్తల కుటుంబాల్లో జరిగే పెళ్లిళ్లే ప్రయారిటీగా మారాయని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేద కుటుంబాల జాబితాను రూపొందించి, ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఏటా రూ.1 లక్ష లేదా నెలకు రూ.8,500 చొప్పున బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేస్తామని రాహుల్ ప్రకటించారు.

# ఈవీఎంల భద్రతపై అనుమానాస్పదం

- ఎన్సీపీ(ఎస్పీ) అభ్యర్థి సుప్రియా సూలే
- స్టోరేజీ గిడ్డంగిలో 45 నిమిషాలు నిలిచిపోయిన సీసీటీవీలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:



మహారాష్ట్రలోని బారామతి లోక్సభ నియోజకవర్గంలో ఈవీఎంల భద్రతపై ఆ నియోజకవర్గం ఎన్సీపీ(ఎస్పీ) అభ్యర్థి సుప్రియా సూలే ఆందోళన వ్యక్తం చేశారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరచిన గిడ్డంగిలో సోమవారం ఉదయం 45 నిమిషాల పాటు సీసీటీవీలను స్విచ్చాఫ్ చేశారని ఆమె ఆరోపించారు. బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలేపై ఆమె కజిన్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునీతా పవార్ పోటీ చేస్తున్నారు. బారామతి లోక్సభ ఎన్నికల పోలింగ్ తర్వాత ఈవీఎంలు ఉంచిన గోదాములో సిసీటీవీలను సోమవారం ఉదయం 45 నిమిషాలు నిలిపేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గోదాములో ఈ పరిణామం చోటుచేసుకోవడం అనుమానాస్పదంగా ఉంది. ఇది అది పెద్ద భద్రతా లోపం'' అని సుప్రియ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల ప్రతినిధులను, అధికారులను, జిల్లా యంత్రాగాన్ని సంప్రదించినా సంతృప్తికరమైన జవాబు రాలేదని, ఈవీఎంలు ఉంచిన ప్రాంతంలో టెక్నీషియన్లు కూడా అందుబాటులో లేరని ఆమె తెలిపారు. ఈవీఎంల స్టోరేజీ స్టేటస్ను తెలుసుకునేందుకు తన ఎన్నికల ప్రతినిధులను కూడా అనుమతించలేదని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వెంటనే దీనిని పరిగణనలోకి తీసుకుని సీసీటీవీలు క్లోజ్ కావడానికి కారణాలను వెల్లడించాలని ఆమె కోరారు. ఈ ఘటనకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## రిటర్నింగ్ అధికారి వివరణ

కాగా, గోదాము ఆవరణలో ఎలక్ట్రిక్ పనుల కారణంగా స్వల్పవ్యవధి పాటు కెమెరాల కేబుల్ను తొలగించినట్టు ఎన్నికల అధికారులు వివరణ ఇచ్చారు. దీనిపై బారామతి రిటర్నింగ్ అధికారి కవిత ద్వివేది మాట్లాడుతూ, ఎన్సీపీ (ఎస్పీ) ఫిర్యాదుపై విచారణ చేశామని, గోదాములోని ఒక కేబుల్ను ఎలక్ట్రీషియన్ తొలగించడంతో డిస్ప్లే యూనిట్ షట్ డౌన్ అయినట్టు తెలిసిందని చెప్పారు.

# రేవంత్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచాలి

- ఎన్నికల కమిషన్ కి రఘునందన్ రావు పిర్యాదు
- సిఎం కొడంగల్ ప్రెస్ మీట్ పై అభ్యంతరం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. వికారాబాద్ జిల్లా కొడంగల్లో సీఎం రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఈసీకి ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈసీ నిబంధనలను ఉల్లంఘించారని, తక్షణమే సీఎంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కొడంగల్లో ఓటు వేసిన అనంతరం సీఎం రేవంత్ ప్రెస్మీట్ పెట్టడంపై రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు వేసిన తర్వాత రాజకీయపరమైన అంశాలపై సీఎం ప్రెస్మీట్ పెట్టారంటూ మండిపడ్డారు. ప్రెస్మీట్ లో మోదీ, బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఓటమి భయంతోనే నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం చేశారని విమర్శించారు. తక్షణమే ఈసీ స్పందించి సీఎంను గృహ నిర్భందంలో ఉంచాలని పేర్కొన్నారు.సీఎం రేవంత్రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ప్రెస్మీట్ నిర్వహించారు. పలు అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. రైతు రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్న సీఎం రేవంత్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమన్నారు. పై వ్యాఖ్యలు ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్నాయని రఘునందన్ రావు పేర్కొన్నారు. రేవంత్రెడ్డిపై తక్షణమే ఈసీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# వెంటనే రుణమాఫీ చేయడమే తొలి కర్తవ్యం

మొదటిపేజీ తరువాయి

గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ఒక ఉదంతాన్ని వివరిస్తూ, నాకు ఇద్దరు తల్లులు ఉన్నారని, ఒక ఇంద్రాజీ, ఒక సోనియా జీ అని ఒక వీడియోలో చెప్పాను. ఇది మా అమ్మకు నచ్చలేదు నీకు ఇద్దరు తల్లులు ఎలా అవుతారు అన్నారు. ఇంద్రాజీ నన్ను రక్షించి, దారి చూపితే, నువ్వు జన్మనిచ్చావన్న ఆయన, అందుకే నాకు ఇద్దరు తల్లులు ఉన్నారని మా అమ్మతో చెప్పానన్నారు. రాయ్బరేలీ మా ఇద్దరి తల్లుల పూర్వీకుల భూమి అని, అందుకే రాయ్బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వచ్చానని రాహుల్ గాంధీ అన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం

ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు స్పష్టంగా చెప్పారని రాహుల్ గాంధీ బీజేపీపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగం లేకపోతే అదానీ, అంబానీల ప్రభుత్వం వస్తుంది. రిజర్వేషన్లతోపాటు ప్రభుత్వం నుంచి రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ పోరాటం అన్నారు.

## పేదల కోసమే పోరాటం

రైతులు, పేదలను కాపాడేందుకే ఈ పోరాటం అని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోట్లాది మంది కోటీశ్వరులను సృష్టిస్తుందని రాహుల్ గాంధీ ప్రజలకు వాగ్దానం చేశారు. భారతదేశంలోని కోట్లాది మంది మహిళల ఖాతాల్లోకి లక్షల రూపాయలు వస్తాయి. ప్రతి నెలా మహిళల ఖాతాలోకి డబ్బులు వస్తాయన్నారు. యువతకు వాగ్దానం చేసిన రాహుల్ గాంధీ ఆగస్టు 15 నాటికి యువతకు 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.

## పెన్షన్తో ఉద్యోగం

భారత సంకీర్ణ ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థను నిలిపివేయబోతోందని రాహుల్ గాంధీ అన్నారు. పెన్షన్తో ఉద్యోగం వస్తుంది. జూన్లో మా ప్రభుత్వం వస్తుందని, కోట్లాది మంది యువతకు కొత్త హక్కు కల్పిస్తామని, దాని కింద ఏడాదిపాటు పర్మినెంట్ ఉద్యోగ హక్కు కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు.

## త్వరలో పెళ్లి చేసుకోబోతున్నా

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పెళ్లి ప్రశ్నపై సమాధానం ఇస్తూ, త్వరలో వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ రాయ్బరేలీతో పాటు వాయనాడ్ నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే

# ఇండియా కూటమి గెలుపు ఖాయం

మొదటిపేజీ తరువాయి

చేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం అద్భుతం ఏమీ కాదని, దేవుడి దయతోనే తనకు 20 రోజుల పాటు బయట ఉండడానికి బెయిల్ వచ్చిందని చెప్పారు. ఆప్ నాయకులను ప్రజలు గౌరవిస్తారని.. ప్రేమిస్తారని కేజ్రీవాల్ అన్నారు. జూన్ 2న మళ్లీ జైలుకు వెళ్లాలని.. జూన్ 4న జైల్లోనే ఎన్నికల ఫలితాలను చూస్తూ ఉంటానని.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే జూన్ 5న మళ్లీ జైలు నుంచి బయటకు వస్తానని పార్టీ కౌన్సిలర్లకు కేజ్రీవాల్ ధైర్యం చెప్పారు.

## మమ్మల్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు

తనను జైలులో పెట్టిన తర్వాత మీ ఆత్మ నా మనోధైర్యాన్ని పెంచింది. మమ్మల్ని విచ్ఛిన్నం చేసేందుకు చాలా ప్రయత్నించారు కానీ మీరు ఎక్కడికీ వెళ్లలేదు. ఇతర పార్టీలకు మీరే ఆదర్శం...జైలులో నన్ను అంత మొందించేందుకు శాయశక్తులా ప్రయత్నించారు... ఒక్కోసారి నన్ను అవమానించేవారు, 5 రోజులుగా ఇన్సులిన్ కూడా ఇవ్వలేదు. నేను డయాబెటీస్ పేషెంట్ని... ఇన్సులిన్ ఇవ్వండి, ఇన్సులిన్ ఇవ్వండి అని డాక్టర్తో పదే పదే చెప్పినా పట్టించుకోలేదని కేజ్రీవాల్ తెలిపారు.

## సెల్లో రెండు సిసిటివి కెమెరాలు

తీహార్ జైలులోని తన సెల్లో రెండు సిసిటివి కెమెరాలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు 13 మంది అధికారులు పర్యవేక్షించారని తెలిపారు. పీఎంఓకు సీసీటీవీ ఫీడ్ను కూడా అందించారని చెప్పారు. మోదీ, జైలులో తనను పర్యవేక్షిస్తున్నారని.. మోదీకి తనపై ఎలాంటి ద్వేషం ఉందో తనకు తెలియదన్నారు.

## జూన్ 2న వరకు బెయిల్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్కు లోక్సభ ఎన్నికల ప్రచారం కోసం జూన్ 1 వరకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న కేజ్రీవాల్ తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఏడు దశల ఎన్నికలకు జూన్ 1 చివరి రోజు కాగా జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# ప్రశాంతంగా ఎన్నికలు

- **ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్**
- **వివిధ కారణాలపై 38 కేసులు నమోదు**
- **రూ.330 కోట్లు సొత్తు స్వాధీనం**

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లుగా తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వికాస్రాజ్, రాష్ట్రంలో పోలింగ్ శాతం బాగానే నమోదైందని పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంత అనేది రేపు వెల్లడిస్తామని తెలిపారు. ఇవాళ వివిధ కారణాలపై 38 కేసులు నమోదు చేశామని వివరించారు. జీపీఎస్ ఉన్న వాహనాల్లో ఈవీఎంలు తరలిస్తామన్నారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రూ.330 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా వికాస్రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 వందల కేంద్రాల్లో పోలింగ్ కొనసాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూమ్లకు చేరతాయని తెలిపారు. కచ్చితమైన పోలింగ్ శాతం రేపు మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు. పోలింగ్పై మంగళవారం స్క్రూటినీ ఉంటుందని, ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే రేపు తెలుస్తుందని వివరించారు. రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 6 గంటల లోపు క్యూలో ఉన్న వారికి అధికారులు ఓటువేసే అవకాశం కల్పించారు.

# 18 కిలో మీటర్లు నడిచి ఓట్లేసిన గిరిజనులు

- **చైతన్యం ప్రదర్శించిన పెనుగోలు వాసులు**
- **ప్రభుత్వాలు తమకు న్యాయం చేయట్లేదని అవేదన**

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు గిరిజనులు తరలివచ్చారు. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెనుగోలుకి రహదారులు లేక 18 కిలో మీటర్ల దూరం కాలినడకన గుట్టలు వాగులు దాటుకుంటూ వచ్చి గిరిజనులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా 18 కిలో మీటర్లు గుట్టలు దాటుతూ తమ ఓటు హక్కును వినియోగిస్తున్నా ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో అయితే గ్రామంలో నీళ్లు నిలిచిపోతున్నాయని, ఆ సమయంలో చాలా మంది చనిపోయినా ఏ సర్కారు పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా తమను ఆదుకుంటారని పెనుగోలు గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప తమ తలరాతలు మారడం లేదని పేర్కొన్నారు. మరోవైపు భద్రాచలం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల నుంచి ఆదివాసీలు భారీ సంఖ్యలో కదిలి వచ్చి క్యూలైన్లలో నిలిచి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో పోలింగ్ను భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ పరిశీలించారు.



## ఓటేసిన మాజీ సర్పంచ్

**ఆర్మూర్, విశాల భారతి**
నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ మెరుగు అనురాధ సుభాష్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## అనాజ్ పూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి దంపతులు



**పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.**



## ఓటు హక్కును వినియోగించుకున్న భూపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం రామచంద్రాపురం పట్టణం ఐటిఐ కాలేజీ పోలింగ్ కేంద్రంలో మాజీ ప్రొటెం చైర్మెన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డిలు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఓటేయాలని వారు పిలుపునిచ్చారు. అంతకుముందు బీఅర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకటరామిరెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ నివాసంకి వచ్చి మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికల నిర్వహణ గురుంచి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జైపాల్, రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



**ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ రాం చందర్ రావు**



## కుటుంబ సమేతంగా ఓటు వేసిన నివేదిత

**విశాలాభారతి,కంటోన్మెంట్ :**సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక 5వ వార్డు పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్ 95 గాంధీయన్ స్కూల్లో ఓటు వేశారు.తల్లి గీత, సోదరి నమ్రతతో కలిసి నివేదిత సాయన్న ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లంతా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నివేదిత సాయన్న కోరారు.





## ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామి రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా మనకు గొప్ప అవకాశం లభించిందని తెలిపారు. ఓటు వేయడం మనందరి బాధ్యత అన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేందుకు, ప్రతి ఒక్కరూ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎంపీగా తన విజయం పట్ల ధీమా వ్యక్తం చేశారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్..**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ఆయన కోరారు.



## పోలింగ్ బూతులను సందర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

**విశాలభారతి, కుత్బుల్లాపూర్ :** మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పోలింగ్ బూతులను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. జగద్గిరిగుట్ట, గాజులరామారం, బహదూర్ పల్లి, బౌరంపేట్, నిజాంపేట్, ప్రగతి నగర్, చింతల్ లలో పలు పోలింగ్ బూత్ లని సందర్శించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కోలన్ గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, రాము గౌడ్, ఆగం పాండు, బొంగునూరి కిషోర్ రెడ్డి, దివాకర్, చౌదరి, జగన్ ఉన్నారు.



## హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ విశాలభారతి:**పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ను టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ హయత్ నగర్ ఓల్డ్ విలేజ్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలో ప్రజలందరికీ ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజలు తమ ఓటు తీర్పుతో నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు. పనిచేయని ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను మార్చి వేసే శక్తి ఓటు ఉందని.. ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి.. ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియచేప్పాలి

■ **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**విశాలభారతి,కంటోన్మెంట్ :**ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుతోనే తీర్పు సాధ్యమని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోయినపల్లి,పెద్ద తోకట్ట ప్రాంతంలోని సెయింట్ రీటా హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆనంతరం మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు డివిజన్లోని పోలింగ్ బూతుల వద్ద ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆయా బూత్ ఏజెంట్లను, బిఆర్ఎస్ కార్యకర్తలను నాయకులు కలిసి పోలింగ్ బూతుల వద్దకు వెళ్ళి పరిశీలించి అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్,మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, లడ్డు నరేందర్,డోలి రమేష్,ఢిల్లీ పరమేష్,లక్ష్మణ్ యాదవ్ వెంకటేష్ యాదవ్ అనిల్ కిషోర్ గౌడ్,జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, అమీనుద్దీన్, భాగ్యానంద్, ఉస్మాన్ ఇబ్రహీం , చిన్న యాదవ్, ఖలీల్ భాయ్ సతీష్, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.













## మా బాధ్యతగా మేము ఓటెసినం.. !

**విశాలభారతి:**

**ఓటు వేయడం ప్రతి వ్యక్తి సామజిక బాధ్యత.. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే అందరూ ఓటెయ్యాలి. మన దేశంలోని సార్వత్రిక ఎన్నికలు ఏడు దశలలో జరుగుతున్నాయి. అందులో భాగంగా నాల్గవ దశ పార్లమెంటరీ సార్వత్రిక ఎన్నికలలో సామాజిక బాధ్యతతో చాలా మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.**







చందు, పాలకీడు మండలం రిపోర్టర్



ఎండీ. ఫయాజ్, కల్వకుర్తి



పెరుమాండ్ల రాజబాబు గౌడ్, సైదాపూర్



తొర్రూరు రిపోర్టర్ కార్తీక్



పాలకుర్తి రిపోర్టర్ విజయ్



కోదాడ రిపోర్టర్ రవి



బిల్ల సంతోష్ కుమార్ ధర్వల్లి మండల్ రిపోర్టర్



గుడిపూడి రామకృష్ణ, సూర్యాపేట



వెంకన్న రిపోర్టర్, నల్లగొండ జిల్లా



అనంతగిరి మండల రిపోర్టర్ శ్రీరామ్



మున్న వెంకటేష్ నూతనకల్ మండలం



భీమదేవరపల్లి రిపోర్టర్ శ్యామ్



# ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

■ సీపీ తరుణ్ జోషి ఐపీఎస్

**భువనగిరి, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ అన్నారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహేశ్వరం జోన్, ఎల్బీనగర్ జోన్, మల్కాజిగిరి జోన్, భువనగిరి జోన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాంత రాలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్టు తెలిపారు. రాచకొండకు సంబంధించిన ఆరువేల మంది పోలీసు సిబ్బందితోపాటు 2500 మంది అదనపు కేంద్ర బలగాలు సంయుక్తంగా బందోబస్తు విధులను నిర్వర్తిస్తున్నాయని ముందస్తుగా తీసుకున్న భద్రత చర్యల వల్ల పకడ్బందీ ఏర్పాట్ల మూలంగా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగ లేదని పేర్కొన్నారు. రాచకొండ ఐటీ సెల్ ద్వారా సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి ఎన్నికల అధికారులతో కలిసి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కమీషనర్ వెంట యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ సునీత, ఏసీపీలు, సిఐ లు, ఎస్ఐ లు ఇతర అధికారులు ఉన్నారు.

# ఇండిపెండెంట్ ఆరుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు విత్ డ్రా

■ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే తమ మద్దతు



**పాలకీడు, విశాలభారతి:** వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నటువంటి ఆరుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈరోజు విత్ డ్రా చేసి వరంగల్ ఖమ్మం నల్గొండ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ప్రజల తరపున విద్యార్థులు తరపున నిరుద్యోగుల తరపున మాట్లాడే గొంతుక గొంతుకలు తక్కువైన సందర్భంలో వీరి గొంతుకగా తెరమీదకు వచ్చినటువంటి తీన్మార్ మల్లన్నను గెలిపించి చట్టసభల్లో పంపించడం ద్వారా ప్రజలకి మంచి జరుగుతుందని ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్ర చరిత్రలోనే తన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసి ఇచ్చేసి తన మంచి మనసును నిలుపుకున్నటువంటి వ్యక్తి తీన్మార్ మల్లన్న రాజకీయాలు శ్వేత పత్రం లాగా మంచి మనసు లాగా చేయాలని చెప్పేసి రాజకీయాన్ని ఒక పవిత్ర కార్యముగా భావించి తన ఆస్తులను ప్రభుత్వానికి రాయడం అనేది తమ మనసులను జయించిందని.. అంతేకాకుండా రైట్ టు రికల్ తన మీద తన పనితనం మీద రైట్ టు రీకాల్ ద్వారా ప్రజలకు మంచి అవకాశాన్ని ఇచ్చాడు ఇటువంటి రైటు రీకల్ తనమీద తాను ప్రయోగం చేసినటువంటి వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోనే లేడు, అని చెప్పి మేము భావిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతు వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ కౌన్సిల్ అభ్యర్థిగా ఉంటూ పై విషయాలు ముట్టంగించడం అనేది చాలా సాహసమే అని చెప్పాలి కాబట్టి అటువంటి వ్యక్తి అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ కాన్స్టెంటెన్సీ లో ఉన్నటువంటి నాలుగు లక్షల యాభై వేల మంది ఓటర్లు అత్యధిక మెజార్టీతో కనివిని ఎరుగని మెజార్టీతో గెలిపించి చట్టసభల్లో పంపించాలని విత్ డ్రా చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థులు మీడియా సమావేశంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల సైదులు, జన్ను భరత్, నరేందర్ సోమగాని, రత్నం ప్రవీణ్, గంగిరెడ్డి కోటిరెడ్డి, బండారి నాగరాజు తదితరులు పాల్గొని తమ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే మద్దతు తెలుపుతామని తెలియజేశారు.



# ప్రశాంతంగా లోక్ సభ ఎన్నికలు

■ మండలం మొత్తంలో 80 శాతం పోలింగ్ నమోదు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రం, అన్ని గ్రామాలలో ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యాయి. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. అధికారులు ఓట్లు వేసేందుకు వచ్చిన ఓట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సౌకర్యం, వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి ఓటింగ్ శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకున్నారు.



# కడవరకు అండగా ఎమ్మెల్యే...

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజాక్షేత్రంలో పనిచేసిన నికార్సైన నాయకుడు పట్టణం లోని 31 వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ అనారోగ్య కారణంగా మృతి చెందారు. కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృత దేహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కౌన్సిలర్ రాధాకృష్ణ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఉన్నారని, ప్రజా నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నాడని బండారు రాధాకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం దురదృష్టకమన్నారు. రాధాకృష్ణ మృతి కుటుంబానికే కాక కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటు అని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పార్థవ దేహాన్ని ఎమ్మెల్యే మోసారు. దగ్గరుండి అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, స్థానిక కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో కొనసాగిన ఎన్నికలు

■ పోలింగ్ బూత్ లలో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ

**నల్లగొండ, విశాలభారతి:** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ లో ఎన్నికల నిర్వహణ పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే దుప్పలపల్లి గోదాంలో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యల పైన సంబంధిత అధికారులతో చర్చించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు. యస్.పి వెంట డిఎస్పీ శివరాం రెడ్డి, సిఐ లు, ఎస్.ఐ లు తదితరులున్నారు.



# వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

■ ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం సూర్యాపేట లోని కృష్ణా నగర్ 66 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిదంగా రామన్ కాన్సెప్ట్ హై స్కూల్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయంలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరిసిందని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్థానిక పి డబ్ల్యూ డి ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా యస్.పి. రాహుల్ హెగ్డే తో కలసి 13 నల్గొండ, 14 భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిదీలలో గల పోలింగ్ కేంద్రాల్లో జరుగుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నందున ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి 13 నల్గొండ పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్ లలో గల పోలింగ్ కేంద్రాల్లో జరిగే పోలింగ్ సరళి ని వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ సరళి తెలిసే విదంగా చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఈ. ఓ అప్పారావు, డి.ఆర్.డి.ఓ మధుసూదన్ రాజు, డి.పి.ఓ సురేష్ కుమార్, ఆర్.డి.ఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

■ పోలింగ్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

■ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్



**మణుగూరు, విశాలభారతి :** మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం నాడు జరిగిన పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్న పోలింగ్ సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ముగించడం జరిగిందని 110(ఎస్టీ)పినపాక అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం నాడు మణుగూరు తాసిల్దార్ కార్యాలయం నియోజక వర్గంలోని పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 250 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ విధులు నిర్వహించిన పి ఓ లు ఏపీవోలు ఓపిఓలు మరియు ఇతర సిబ్బంది బాధ్యతతో తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించడం తో ప్రక్రియ సజావుగా జరిగిందని ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం సిబ్బందికి సహకారం అందించి వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా పోలింగ్ విధులలో పాల్గొనే అధికారులు వారి సిబ్బందిని తీసుకొని సకాలంలో వివిధ పోలింగ్ స్టేషనులకు సురక్షితంగా అన్ని ఏర్పాట్లు చేసుకొని సమయానుకూలంగా ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి సహకరించిన వివిధ పోలింగ్ స్టేషన్లలోని గ్రామాల ప్రజలకు మరియు పోలింగ్ ఏజెంట్లకు అలాగే ప్రత్యేక రక్షణ కల్పించిన పోలీసులకు, సామాగ్రి తరలించడానికి తిరిగి తీసుకోవడానికి అహర్నిశలు పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వాలంటీర్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గ్రేస్ వాలీస్ ఐడియల్ స్కూల్లో 182 వ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్న భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల తమ్మర లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు దంపతులు,
భారతదేశ మాజీ సైనిక అధికారి గుండా మధుసూదన్ చౌదరి, నియోజక వర్గ వ్యాప్తంగా 72.40 శాతం పోల్ అయ్యాయి.




# సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీకే అత్యధిక ఓట్లు

■ బిఆర్ఎస్ పని అయిపోయింది

■ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకే అత్యధిక ఓట్లు వస్తాయని, బిఆర్ఎస్ పని అయిపోయింది, బిజెపి తగ్గిపోయిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బేబీ మూన్ పాఠశాలలో ని బూత్ నెంబర్ 89లో తమ ఓటుహక్కు ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ఓట్లు సంపాదిస్తే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అత్యదిక స్థానాలు కైవసం చేసుకోబోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కాబోతున్నారని చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డితో పాటు పలువురు ఉన్నారు.




# కౌన్సిలర్ మృతి పట్ల పలు పార్టీల నాయకుల సంతాపం

■ రాధాకృష్ణ మరణం తీరని లోటు

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని 31వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ గత కొంతకాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించడం పట్ల సోమవారం బసవన్న గడ్డ ప్రాంతంలో ఆయన నివాసానికి పలువురు రాజకీయ ప్రముఖులు బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీకి చెందిన నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతి చెందిన కౌన్సిలర్ రాధాకృష్ణ భౌతికకాయానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పుష్పగుచ్చం వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. రాధాకృష్ణ మృతి తీరని లోటని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా కొనసాగుతూ 31వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీలో గట్టిపట్టున్న నాయకుడిగా పేరొందిన బండారు రాధాకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై మరణించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ స్థానిక కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ డి వెంకటేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులతో పాటు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ తదితరులు నివాళులర్పించారు.



# రాష్ట్రవ్యాప్తంగా 14 సీట్లు గెలవబోతున్నాం

■ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...

**వనపర్తి విశాల భారతి:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, సతీమణి శారద రెడ్డి దంపతులిద్దరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి మాట్లాడుతూ .. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది కుటుంబాలను కలిశామని ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 60 వేల నుంచి 70 వేల ఓట్ల మెజారిటీతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలవబోతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని దీవిస్తున్న ఓటర్ల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# మాకే ఓటు వేయండి.. ఎన్నికల వేళ ఆసక్తికర సంఘటన

**చిట్యాల, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల వేళ చిట్యాల పట్టణంలోని పోలింగ్ బూత్ దగ్గర ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు ఓటింగ్ కి వెళ్తుండగా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ, పాటి మాధవ రెడ్డి, మారగొని రమేష్ లు హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరడంతో సీతారాములు నవ్వుతూ మా సిపిఎం పార్టీ అభ్యర్థి కి వేసే ఓటు క్రాస్ చేయమంటారా మీరు మా సిపిఎం అభ్యర్థికి ఓటు వేయండని నవ్వుతూ సమాధానం ఇవ్వడంతో అందరూ కాసేపు నవ్వుకున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న బాజిరెడ్డి గోవర్ధన్

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పార్లమెంట్ ఎలక్షన్స్ ప్రశాంతంగా ముగిసాయి. ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ పోలింగ్ కొనసాగింది. మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఉదయం పూట, సాయంత్రం పూట అత్యధికంగా పోలింగ్ వేయడం ద్వారా పోలింగ్ శాతం పెరిగింది. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సతీ సమేతంగా సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామానికి విచ్చేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. జగిత్యాలనుండి మొదలుకొని, బాల్కొండ, అర్మూర్, నిజామాబాద్ రూరల్ పర్యటిస్తూ వచ్చానని, ఉదయం నుండి 10 గంటలవరకు 30 శాతం పోలింగ్ జరిగిందని, తర్వాత 4 నుండి 5 లోపల 70 నుండి 75 శాతం పోలింగ్ జరిగిందని దీనికి కారణం ప్రజలలో చైతన్యం వచ్చిందని, ఈ రోజున ప్రజలు ఏమనుకుంటున్నారంటే గత 4 నెలల కిందట జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో తప్పుడు వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కిచ్చుకుందని, అయితే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలనే ఆలోచనలో వున్నారని, ముఖ్యంగా మహిళలకు చాలా అన్యాయం చేశారని మహిళలూ అందరు ఓటు రూపంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలని నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్, ఎంపీపీ, మండల్ ప్రెసిడెంట్, మాజీ సోసిటీ చైర్మన్, మండల, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాలుగోన్నారు.





## చిట్కుల్ లో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు





- తల్లిదండ్రుల స్మారక విగ్రహాల వద్ద ఆశీర్వాదం తీసుకున్న నీలం
- ఓటు హక్కు వినియోగం మనందరి బాధ్యత

**పటాన్ చెరు, విశాలభారతి:** మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసే ముందు తల్లిదండ్రులు నిర్మల్, రాధా స్మారక విగ్రహాల వద్ద పూలమాలలతో నివాళులర్పించి, ఆశీర్వాదం తీసుకున్నారు. పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తన స్వగ్రామమైన చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో నీలం మధు ఓటు వేశారు. ఆయన సతీమణి కవితతో కలిసి ఓటు హక్కును వినియోగించుకునున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైందని, అలాంటిది ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని కూడా ఆయన పరిశీలించమన్నారు. ప్రజా పాలనను ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని నీలం మధు ధీమా వ్యక్తం చేశారు.



## ఓటు విలువ మహోన్నతమైనది

- తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువ మహోన్నతమైనదని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం తన స్వగ్రామమైన సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో తన సతీమణి పటేల్ లావణ్యతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకొని పౌరులుగా తమ బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం అనివార్యమైందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని, ఓటింగ్ ప్రక్రియ ను పరిశీలిస్తే బిఆర్ఎస్, బీజేపీ లను ప్రజలు తిరస్కరించినట్లు తెలుస్తుందని చెప్పారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి సూర్యాపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలెంల గ్రామ సర్పంచ్ రామసాని రమేష్‌నాయుడు, వేణురెడ్డి, రహ్మతుల్లా ఖాన్, వెంకటరెడ్డి, వెంకన్నతో పాటు పలువురు ఉన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**ఆర్మూర్ విశాల భారతి** నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, తన భార్య రేవతి, కూతురు సుచరిత రెడ్డి లతో కలిసి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు అత్యంత విలువైనది అని అన్నారు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య



**భీమదేవరపల్లి విశాల భారతి** మండల పరిధిలో ఓ మహిళ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. వంగర ఎస్సై నిలోజు వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం.. రామ్ నగర్ గ్రామానికి చెందిన దప్పు శోభ (42) గత పది సంవత్సరాల క్రితం పురుగుల మందు తాగడంతో అప్పటి నుండి ఆరోగ్యం క్షినించింది. అలాగే మెదడులో ఇన్ఫెక్షన్ కావడంతో తరచూ ఆమె మందులు వాడుతుంది. ఆ బాధను భరించలేక సోమవారం ఉదయం ఇంట్లో నుండి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్ళిపోయింది. తల్లిగారింటికి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు అనుకున్నారు. మృతురాలి భర్త దప్పు రవి పశువులకు మేత వేయ్యడానికి బావి వద్దకు వెళ్లగా చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించడంతో ఒక్కసారిగా బోరుమని విలపించాడు. కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూడగా పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కూతురు స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



## కాంగ్రెస్ కే ప్రజల మద్దతు

- ఎమ్మెల్యే వేముల

**చిట్యాల, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ప్రజల మద్దతు ఉందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా చిట్యాల పట్టణంలోని పోలింగ్ బూతుల వద్ద ఉన్న పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి రావాలని యావత్ భారత దేశ ప్రజలు కోరుకుంటున్నారని కచ్చితంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ కూటమేనని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని ఎన్నికల కోసం నాయకులు కార్యకర్తలు విస్తృతంగా కృషి చేశారని వారి కృషిని మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి ఇచ్చిన వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు పూలమ్మ, పందిరి గీతా రమేష్, నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, ఎద్దులపూరి కృష్ణ, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, చెరుపల్లి శ్రీశైలం, పోకల అశోక్, సాగర్ల గోవర్ధన్, మరగాని రమేష్ గౌడ్,
జయరపు శివ, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ఖాయం

- కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్

**సిరికొండ, విశాల భారతి** పార్లమెంట్ ఎలక్షన్లో భాగంగా నిజామాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఉమ్మాజీ నరేష్ సిరికొండ మండలములో పరియటించి న్యావనంది గ్రామములో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలిచినా నాలుగు నెలలోనే చేసిన అభివృద్ధి, ఇచ్చిన 6 గ్యారంటీలు మహిళకు ఉచిత బస్సు, రెండువందల యూనిట్ల ఉచిత కరెంట్, ఐదువందలకే గ్యాస్ సిలెండర్, ఆగస్టు 15 తారీకు లోపు రెండులక్షల రైతు రుణమాఫీ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని దిమతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని లక్ష మెజారిటీతో గెలిపిస్తున్నమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ అమ్మాజీ నరేష్ తో పాటు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి కింది నరేందర్, ఎక్స్ ఎంపిటిసి ముష్కిల్ నరేందర్, బుస జనార్ధన్, న్యావనంది యూత్ సభ్యులు పాలుగోన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**భీమదేవరపల్లి విశాల భారతి** పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోకుల ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు మహిళలు, పురుషులు భారీగా తరలివచ్చారు. 73.76 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ మొత్తం ఓటర్లు 28505 ఓట్లు వేశారు. మండలంలోని తమ సొంత గ్రామాల్లో కుటుంబ సమేతంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్, బిజెపి జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వారి వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని, ఓటుతో మార్పు తేవచ్చని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.



## ఓటేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** శాఖభువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలకు సేవ చేసే తనకు నచ్చిన నాయకుడిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకునే అవకాశం ఉందని అన్నారు. ఎలక్షన్ డే అంటే సెలవు రోజు కాదని ఓటు నిర్ణయించే అధికారం ఓటర్కి ఉందని అన్నారు. ప్రతి ఓటరు బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.



## ప్రజలంతా కాంగ్రెస్ వైపే

- ఓటు హక్కు వినియోగించుకున్న మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన ప్రజలు లోకసభ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, భారీ మెజార్టీతో నల్గొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలవబోతున్నాడని సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికలలో భాగంగా సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకొని మాట్లాడారు. మండలం లో ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోల గాని సైదులు గౌడ్, శంకరమద్ది వెంకటరెడ్డి, కోళ్లు సైదులు, వెంకన్న, జానీ, గోవిందరాజు, కృష్ణ, నాగయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఓటే వజ్రాయుధం

- కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి**
ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ పట్టణంలో గల మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఓటే వజ్రాయుధమని ఈ సందర్భంగా అన్నారు






# ఎలక్షన్ డే హీట్.. ఓట్లు వేసిన టాప్ స్టార్లు..





టాలీవుడ్ స్టార్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, పవన్ కల్యాణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. హైదరాబాద్ లో వారి వారి పోలింగ్ బూత్ లలో ఓటు వేసి వచ్చారు. ప్రజలంతా తమ ఓటును సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్ ని నిర్ధేశించుకోవాలని, సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సదరు స్టార్లు పిలుపునిచ్చారు. మెగాస్టార్ చిరంజీవి తన భార్య సురేఖ కొణిదల ఓటింగులో పాల్గొన్నారు. అనంతరం చిరంజీవి విలేకరులతో మాట్లాడుతూ, తన అభిమానులను ఓటు వేయాలని కోరారు. యువకులను ఉద్దేశించి చిరంజీవి మాట్లాడుతూ.. అందరూ ఇండ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని కోరారు. కొత్త నీరు వస్తోంది. మీ ఓటు శక్తిని ఉపయోగించుకోవాలని యువ ఓటర్లను అభ్యర్థిస్తున్నాను. ఓటు వేయడం మన హక్కు అని చిరు అన్నారు. అల్లు అర్జున్ జూనియర్ ఎన్టీఆర్ కూడా ఓటు వేసి సిరా నింపిన వేలిని చూపించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఇది మనం రాబోయే తరాలకు అందించాల్సిన మంచి సందేశమని భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ దేశ పౌరులకు ఇది చాలా బాధ్యతాయుతమైన రోజు. మన జీవితంలో వచ్చే ఐదేళ్లకు ఈ రోజు అత్యంత కీలకమైన రోజు కాబట్టి ఆ చిన్న ప్రయత్నం చేద్దాం. దయచేసి మీ ఓటు వేయండి.. బాధ్యతాయుతంగా ఓటు వేయండి అని అల్లు అర్జున్ కోరారు. తారక్ తన తల్లి గారితో కలిసి ఓటు వేసారు.

జగన్ బాబు పవన్ ఓటు వేసారు: ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జగన్ పులివెందులలో ఓటు వేయగా, చంద్రబాబు ఉండవల్లి (గుంటూరు జిల్లా)లో ఓటు వేసారు. అలాగే తేదేపా నాయకుడు నందమూరి బాలకృష్ణ శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో ఓటు వేసారు. ప్రజాస్వామ్య రక్షణకు ఓటు పవిత్రమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బాలకృష్ణ కోరారు. మరోవైపు భార్య అన్నా లెజినోవాతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో విజయవాడకు చేరుకుని మంగళగిరిలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల నాలుగో దశ పోలింగ్ ఈరోజు మే 13న ఒకేసారి జరుగుతుండగా నాయకులు ఓటు వేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. అయితే పవన్ కల్యాణ్ తూ.గో జిల్లా పిఠాపురం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.








# రజినీకాంత్ Vettaiyan నుండి నయా షూటింగ్ అప్‌డేట్

సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న తాజా చిత్రం Vettaiyan. తలైవా 170గా వస్తోన్న ఈ చిత్రానికి జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ (దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ టీజర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. దుషారా విజయన్, రితికా సింగ్ఫ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, మాలీవుడ్ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రంలో రజినీకాంత్ పాత్రకు సంబంధించి చిత్రీకరణ పూర్తయింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా మేకర్స్ అధికారికంగా తెలియజేశారు. ఈ మూవీలో మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. Vettaiyanలో తన పాత్ర కామెడీ టచ్‌తో సాగుతుందని చెప్పి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. Vettaiyan ఈ ఏడాది అక్టోబర్‌లో థియేటర్లలో సందడి చేయనుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ మరోవైపు తలైవా 171గా తెరకెక్కుతున్న కూలి చిత్రంలో నటిస్తున్నారు.

# కన్నప్ప టీజర్ డేట్ ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణునటిస్తోన్న తొలి పాన్ ఇండియా చిత్రం కన్నప్ప . విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీ రోల్స్ పోషిస్తున్నారు. కాగా ఈ మూవీ నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ రాబోతుందంటూ విష్ణు ఇప్పటికే ఓ వార్తను అందరితో షేర్ చేశాడు. ఆ వార్త ఏంటో కాదు టీజర్ అప్‌డేట్. కన్నప్ప టీజర్‌ను కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో గ్రాండ్‌గా లాంఛ్ చేయబోతున్నారు. మే 20వ తేదీన కన్నప్ప ప్రపంచాన్ని మీకు చూపించేందుకు వేచి ఉండలేకపోతున్నాను. కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో కన్నప్ప టీజర్‌ను లాంఛ్ చేస్తున్నామని ప్రకటించారు. విష్ణు చేతిలో ఖడ్గం పట్టుకొని సమరంలో ఉన్న పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. క్లాస్, మాస్, యాక్షన్ హీరోగా పాపులారిటీ సంపాదించిన బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ కన్నప్పలో కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, Ava Entertainment బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. అక్షయ్‌కుమార్ టాలీవుడ్ ఎంట్రీ ప్రాజెక్ట్ కావడం, స్టార్ యాక్టర్లు నటిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.






# డేట్స్ ఖాళీ లేవు!

కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప-2' చిత్రీకరణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. ఇక బాలీవుడ్‌లో 'యానిమల్' బ్లాక్‌బస్టర్ విజయంతో ఈ సొగసరికి అవకాశాలు వెల్లువెత్తున్నాయి. 'సికిందర్' సినిమాలో సల్మాన్‌ఖాన్‌తో జోడీ కట్టబోతున్నది. విక్కీకౌశల్‌తో 'ఛావా' సినిమాలో నటిస్తున్నది. హిందీలో మరికొన్ని ఆఫర్లొచ్చినా.. డేట్స్ ఖాళీలేని కారణంగా రష్మిక అంగీకరించలేదని అంటున్నారు. మొత్తంగా చూస్తే మరో ఏడాది పాటు రష్మిక మందన్న డేట్స్ దొరకడం కష్టమేనని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది.

# 24 గంటల్లోనే మమ్ముట్టి టర్బో అరుదైన రికార్డు



మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి టర్బో (Turbo). మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మమ్ముట్టి బ్లాక్ షర్ట్, తెలుపు లుంగీలో షార్ట్ హెయిర్, కోరమీసాలతో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాడు. టర్బో చిత్రాన్ని మే 23న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ.. ఇటీవలే మేకర్స్ షేర్ చేసిన పోస్టర్‌లో మమ్ముట్టి జీపుపై రాజసం ఉట్టిపడేలా కనిపిస్తున్నాడు. కాగా తాజాగా విడుదల చేసిన టర్బో ట్రైలర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే 3.25 మిలియన్ల రియల్ టైం వ్యూస్‌తో.. ఎక్కువ మంది వీక్షించిన మమ్ముట్టి ట్రైలర్‌గా అరుదైన ఫీట్ నమోదు చేసింది. టర్బో చిత్రాన్ని వైశాక్ ఫిల్మ్ బ్యానర్‌పై మిధున్ మాన్యుయెల్ థామస్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మమ్ముట్టి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తుండటం విశేషం.



# ఒకే ఫ్రేమ్‌లో ధనుష్, కార్తీ.. తలైవా, కమల్ హాసన్ రూట్‌లో ధనుష్

చెన్నైలో సౌతిండియా ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (నడిగర్ సంఘం) కొత్త భవన నిర్మాణానికి లెజెండరీ యాక్టర్లు రజినీకాంత్, కమల్ హాసన్ 2017లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే Nadikar Sangam భవన నిర్మాణం కోసం తలైవా, కమల్ హాసన్ రూ.కోటి చొప్పున విరాళంగా అందించారు. తాజాగా మరో స్టార్ యాక్టర్ ధనుష్ కూడా నడిగర్ సంఘం నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించేందుకు ముందుకొచ్చాడు. భవన నిర్మాణం కోసం కోటి విరాళంగా ప్రకటించాడు ధనుష్. ఈ మేరకు నటులు నాజర్, కార్తీ (karthi)కి విరాళాన్ని అందజేశాడు. కార్తీ, ధనుష్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ధనుష్, కార్తీ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ ఇద్దరినీ ఒకే ఫ్రేమ్‌లో చూసి సంబరపడిపోతున్నారు అభిమానులు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.